క్లుప్తంగా

శ్రీవారి సేవలో ప్రముఖులు




మంత్రి తానేటి వనిత తమిళ హీరో రవి

తిరుమల: తిరుమల శ్రీవారిని శనివారం రాష్ట్ర మంత్రి తానేటి వనిత, పాండిచ్చేరి ప్రభుత్వ విప్ ఏకేడీ ఆర్ముగం, తమిళ నటుడు జయం రవి దర్శించుకున్నారు. వీరికి ఆలయ అధికారులు ప్రత్యేక దర్శనం ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం ఆలయ రంగనాయకుల మండపంలో పండితులు వేద ఆశీర్వచనాలు అందించగా.. టీటీడీ అధికారులు లడ్డూ ప్రసాదాలతో సత్కరించారు.

తిరుపతిలో ఉద్యోగం అదృష్టం



బాధ్యతలు స్వీకరిస్తున్న తహసీల్దార్ నారాయణరెడ్డి

తిరుపతి అర్బన్: ఆధ్యాత్మిక కేంద్రమైన తిరుపతిలో ఉద్యోగం చేయడం అదృష్టంగా భావిస్తున్నానని తహసీల్దార్ ఎంవీఎస్ నారాయణరెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయన తిరుపతి అర్బన్ తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ శ్రీవారి పాదల చెంత పనిచేయడం ఓ వరంగా భావిస్తున్నట్లు తెలియజేశారు. ఎన్నికల నేపథ్యంలో వైఎస్సార్ కడప జిల్లా సీకే దిన్నె మండలం నుంచి ఇక్కడికి వచ్చినట్లు చెప్పారు. అందరి సహకారంతో ఎన్నికలను పటిష్టంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటానని తెలిపారు. ఈ సందర్భంగా తహసీల్దార్‌ను సిబ్బంది కలిసి అభినందనలు పేర్కొన్నారు.

నిడ్జమ్ జట్టుకు అభినందన



క్రీడాకారులతో బిర్లా స్కూల్ డైరెక్టర్

తిరుపతి ఎడ్యుకేషన్ : ఈ నెల 16నుంచి 18వ తేదీ వరకు గుజరాత్ రాష్ట్రం, అహ్మదాబాద్‌లో జరుగనున్న 19వ నిడ్జమ్ జాతీయ స్థాయి అథ్లెటిక్ పోటీలకు ఉమ్మడి చిత్తూరు జిల్లా నుంచి ఎంపికైన క్రీడాకారులకు శనివారం అభినందన సభ జరిగింది. తొండవాడ సమీపంలోని శ్లోక ఏ బిర్లా విద్యాసంస్థలో జరిగిన ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ డాక్టర్ ఎంఎస్ఏ.శ్రీవాత్సవ టీషర్టులు అందజేసి అభినందించారు. జాతీయ స్థాయి పోటీల్లో విజయం సాధించి జిల్లాకు, రాష్ట్రానికి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు. చిత్తూరు జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ ఎ.గిరిధర్‌రాజు, ఎస్.రాబర్ట్ రాజానందన్ పాల్గొన్నారు.

ఎంతో మేలు చేశారు..

ఓటుతో రుణం తీర్చుకుంటాం

- రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీకే మద్దతు
- ఆత్మీయ సమావేశాల్లో ప్రజలు స్పష్టం
- 20ఏళ్లలో సాధ్యం కాని అభివృద్ధిని చూపాం
- డిప్యూటీ మేయర్ భూమన అభినయ్‌రెడ్డి



సుందరయ్యనగర్ ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న డిప్యూటీ మేయర్ భూమన అభినయ్‌రెడ్డి

తిరుపతి మంగళం : 'తిరుపతి నగరంలోని పేదలకు ఇళ్లు ఇప్పించి సొంతింటి కల సాకారం చేశారు.. పేదల జీవితాల్లో గ్రహణం పట్టిన చంద్రబాబు నిషేధించిన 22 ఏను రద్దు చేయించి వేల కుటుంబాల్లో వెలుగులు నింపారు.. చరిత్రలో నిలిచిపోయేలా తిరుపతి నగరాన్ని అభివృద్ధి పథం నడిపించారు.. తిరుపతి నగరానికి, తిరుపతి నగర ప్రజలకు ఎంతో మేలు చేశారు.. వాటిని మరువలేం.. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీకే ఓట్లు వేసి రుణం తీర్చుకుంటాం' అని తిరుపతి నగరవాసులు స్పష్టం చేశారు. శుక్రవారం డిప్యూటీ మేయర్, వైఎస్సార్ సీపీ సమన్వయకర్త భూమన అభినయ్‌రెడ్డి పాల్గొన్న పలు ఆత్మీయ సమావేశాల్లో తామంతా మీ వెంటే అంటూ ప్రజలు ముక్తకంఠంతో చెప్పారు. నగరంలోని సుందరయ్యనగర్ శ్రీబాలాజీ రజక సంఘం, పట్నూలువీధిలో మహిళలు, బైరాగిపట్టెడలో వాకర్స్ అసోసియేషన్ వారు శనివారం ఆత్మీయ సమావేశాలు నిర్వహించారు. సమావేశాల్లో స్థానిక నాయకులు, ప్రజలు అభినయ్‌రెడ్డిని ఆత్మీయంగా పలకరించి హక్కున చేర్చుకున్నారు. తిరుపతిని ఎంతో అభివృద్ధి చేశారని, మీలాంటి నాయకత్వ లక్షణాలు ఉన్న యువ నాయకుడు ఉండడం నగరవాసుల అదృష్టమన్నారు. రానున్న ఎన్నికల్లో తమ మద్దతు వైఎస్సార్ సీపీకే అని తెలిపారు.

అభివృద్ధి చేశాకే ప్రజల ముందుకు

ఆయా సమావేశాల్లో భూమన అభినయ్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో అందరిలా మాయ మాటలు చెప్పి ఓట్లు అడిగే తత్వం కాదన్నారు. రెండేళ్లలోనే తిరుపతిని ఏ విధంగా అభివృద్ధి చేయవచ్చో చూపించామన్నారు. తిరుపతి నగరాన్ని అన్ని విధాల అభివృద్ధి చేశాకే ప్రజల వద్దకు వచ్చి వైఎస్సార్ సీపీకి మద్దతు ఇవ్వాలని కోరుతున్నానన్నారు. 20ఏళ్లలో ఎవ్వరికీ సాధ్యం కాని అభివృద్ధిని చూపామని తెలిపారు. తిరుపతి నగర అభివృద్ధి రాష్ట్రానికే ఆదర్శంగా నిలుస్తోందని, వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీని ఆదరిస్తే దేశానికే ఆదర్శ నగరంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. 22 మాస్టర్ ప్లాన్ రోడ్ల నిర్మాణంతో తిరుపతి నగరంలోని రహదారులు స్వర్గధామంగా మారాయని సగర్వంగా చెప్పారు. 22ఏ ను రద్దు చేయించి 8వేల కుటుంబాల్లో వెలుగులు నింపినట్లు పేర్కొన్నారు. సీఎం జగనన్న సహకారంతో 26 వేల మంది పేదలకు సొంతింటి కల నెరవేర్చినట్లు తెలిపారు. జగనన్న మళ్లీ సీఎం అయ్యేలా వైఎస్సార్‌సీపీని గెలిపించుకుంటే రాష్ట్రంలో సంక్షేమం మరింత విరాజిల్లుతుందన్నారు. రానున్న రోజుల్లో తిరుపతిని క్రైం ఫ్రీ సిటీగా, అత్యంత పరిశుభ్రమైన నగరంగా తీర్చిదిద్దుతామని అభినయ్ రెడ్డి చెప్పారు.



ఆత్మీయంగా దివ్యాంగుడితో మాట్లాడుతున్న అభినయ్‌రెడ్డి



పాల్గొన్న మహిళలు

పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాల కల్పన



పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న కమిషనర్ అదితి సింగ్

తిరుపతి తుడా: తిరుపతి నియోజకవర్గ పరిధిలోని పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు సౌకర్యవంతంగా, అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని తిరుపతి నియోజకవర్గ ఓటర్ నమోదు అధికారి, నగరపాలక సంస్థ కమిషనర్ అదితి సింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం నగరంలోని పలు పోలింగ్ కేంద్రాలను, ఎస్వీ ఆర్ట్స్ కాలేజీలో స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటు గదులను అధికారులతో కలిసి కమిషనర్ పరిశీలించారు. ముందుగా ఈవీఎంలు, బ్యాలెట్ బాక్సులు భద్రపరిచేందుకు ఎస్వీ ఆర్ట్స్ కాలేజీలో స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటు గదులను పరిశీలించారు. ఎమరాల్డ్స్ కళాశాలలోని పోలింగ్ కేంద్రాల గదులు, మాలవ్యాజి మునిసిపల్ స్కూల్, శ్రీపద్మావతి బాలికల హైస్కూల్, ముత్యాలరెడ్డి పల్లి ఎంపీడీఓ కార్యాలయం, శ్రీకోదండరామ స్కూల్, మహతి వెనుక ఉన్న ఎస్వీ హైస్కూల్, ఆర్ఎస్ మాడ స్ట్రీట్ స్కూల్ పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లోకి వృద్ధులు, వికలాంగులు వెళ్లేందుకు ర్యాంప్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, డీఈఈలు మహేష్, తేజస్విని, సెక్టోరల్ ఆఫీసర్స్, బీఎల్‌ఓలు పాల్గొన్నారు.

ఆర్ట్ ఎగ్జిబిషన్ ప్రారంభం



ఎగ్జిబిషన్‌ను ప్రారంభిస్తున్న ప్రముఖులు

తిరుపతి కల్చరల్: తిరుపతి ఆర్ట్స్ సొసైటీ ఆధ్వర్యంలో ఎస్వీ సంగీత, నృత్య కళాశాల ఆవరణలో ఇండియన్ హెరిటేజ్ అండ్ కల్చర్ అనే అంశంపై రెండు రోజుల ఆర్ట్ ఎగ్జిబిషన్ శనివారం ప్రారంభమైంది. టీటీడీ డీఈవో ఎం.భాస్కర్‌రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ ఎం.ఉమా ముద్దుబాల జ్యోతి ప్రజ్వలన చేసి ఎగ్జిబిషన్‌ను ప్రారంభించారు. తమిళనాడు, పశ్చిమబెంగాల్, కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన 50 మంది చిత్ర కారులు తమ చిత్రాలను, విద్యార్థుల పెయింటింగ్ పోటీల్లో ఎంపికైన చిత్రాలను ఏర్పాటు చేశారు. పలువురు విద్యార్థులు ప్రజలు, కళాభిమానులు హాజరై తిలకించారు. ఆర్ట్ సొసైటీ కార్యదర్శి ఇ.బాలసుబ్రమణ్యం, అధ్యక్షుడు డాక్టర్ హేమాక్షి ఆచారి, ప్రముఖ చిత్ర కారుడు సింగంపల్లి సత్యనారాయణ, రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రసన్న వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలకు ముస్తాబు



ఊరేగింపునకు సిద్ధమైన వాహనాలు

తిరుపతి అర్బన్: తిరుపతి అన్నమయ్య సర్కిల్ సమీపంలోని తహశీల్దార్ కార్యాలయం వద్ద ఏడాది క్రితం నిర్మించిన శ్రీలక్ష్మీ పద్మావతి సమేత ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయం బ్రహ్మోత్సవాలకు ముస్తాబైంది. బ్రహ్మోత్స వాలకు సర్వం సిద్ధం చేసినట్లు, అందరూ ఆహ్వానితులేనని ఆలయ చైర్మన్ చిన్న వెంకటేశ్వర్లు వెల్లడించారు. శనివారం ఆయన ఆలయ కమిటీ సభ్యులతో కలసి మీడియాతో మాట్లాడుతూ ఈనెల 11న అంకురార్పణ, 12న ఉదయం ధ్వజారోహణం ఉంటుందని వివరించారు.

వెల్లివిరిసిన అభిమానం



జేఈఓ సదా భార్గవికి జ్ఞాపిక అందిస్తున్న ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు

తిరుపతి(అలిపిరి): టీటీడీ జేఈఓ సదాభార్గవి బదిలీపై వెళుతుండడంతో శుక్రవారం రాత్రి మహతిలో ఆత్మీయ వీడ్కోలు పలికారు. టీటీడీ ఎంప్లాయీస్ అసోసియేషన్ తరఫున జేఈఓ సదాభార్గవికి పూలాభిషేకం చేశారు. గజమాల, జ్ఞాపికలతో సత్కరించారు. టీటీడీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు చీర్ల కిరణ్, కార్యవర్గ సభ్యులు హేమలత, ఈ.సునీల్ కుమార్, శ్రీహరి, రేఖ, విశ్వనాథం, వంకీపురం పవన్, మణికంఠ, ధరణి కుమార్, పూలహరికృష్ణ, అంకయ్య, శివప్రసాద్, రవికుమార్, తేజేశ్వర్‌రెడ్డి, ఈశ్వర్‌నాయక్, రవికుమార్ రెడ్డి, ఉమా, భార్గవ్ పాల్గొన్నారు.

29 నుంచి కల్యాణ వెంకన్న వార్షిక బ్రహ్మోత్సవాలు

చంద్రగిరి: శ్రీనివాసమంగాపురం శ్రీకల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఈనెల 29 నుంచి మార్చి 8వ తేదీ వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నట్టు టీటీడీ అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు.. ఫిబ్రవరి 28న సాయంత్రం అంకురార్పణతో బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఉదయం 8 నుంచి 9 గంటల వరకు, రాత్రి 7 నుంచి 8 గంటల వరకు వాహనసేవలు నిర్వహించనున్నారు.

వాహన సేవల వివరాలు

- **29న ఉదయం :** ధ్వజారోహణం(మీనలగ్నం) రాత్రి పెద్దశేష వాహనం
- **మార్చి 1 :** ఉదయం – చిన్నశేష వాహనం రాత్రి హంస వాహనం 2వ తేది: సింహ వాహనం, ముత్యపుపందిరి వాహనం
- **3వ తేదీ:** కల్పవృక్ష వాహనం. సర్వభూపాల వాహనం
- **4వ తేదీ:** పల్లకి ఉత్సవం(మోహినీ అవతారం), గరుడ వాహనం
- **5వ తేదీ:** హనుమంత వాహనం, స్వర్ణరథం, రాత్రి గజ వాహనసేవ
- **6వ తేదీ:** సూర్యప్రభ వాహనం, చంద్రప్రభ వాహనం
- **7వ తేదీ:** రథోత్సవం, అశ్వవాహనం
- **8వ తేదీ:** చక్రస్నానం, రాత్రి ధ్వజావరోహణంతో ఉత్సవాలు పరిసమాప్తం

22న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

శ్రీకల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఈనెల 22వ తేదీ ఉదయం 6–10 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరుగనుంది. బ్రహ్మోత్సవాల ముందు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీ.

భారతరత్న అవార్డుపై హర్షం

తిరుపతి కల్చరల్: భారత మాజీ ప్రధాని పీవీ నరసింహరావుకు భారత రత్న అవార్డు ప్రకటించడంపై ఏపీ బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య రాష్ట్ర యువజన అధ్యక్షుడు వేదం హరిప్రసాద్, అధికారప్రతినిధి కొత్తపల్లి విజయ్‌కుమార్ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. భారత జాతి గర్వపడేలా అత్యున్నత స్థాయికి ఎదిగిన గొప్ప వ్యక్తి, భారత రాజకీయాల్లో అపర చాణక్యుడనే పేరు కలిగి ఆయనకు భారత రత్న అవార్డు ప్రకటించిన కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

బహుభాషా కోవిదుడు

పీవీ నరసింహారావుకు భారతరత్న ప్రకటించడం అభినందనీయమని భారతీయ విద్యాభవన్ సంచాలకుడు డాక్టర్ ఎస్.సత్యనారాయణరాజు శనివారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. భారతీయ విద్యాభవన్ ఎదుగుదలకు పీవీ ఎంతో కృషి చేశారని తెలిపారు.

నాడు అధోగతి.. నేడు అద్వితీయ ప్రగతి

గ్రామాల సమగ్రాభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం తీసుకున్న చర్యలు సత్ఫలితాలనిచ్చాయి. ఆదర్శంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా.. సచివాలయాల వ్యవస్థ ద్వారా పంచాయతీలను ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ప్రగతిపథంలో నడిపించారు. తిరుపతి అర్బన్ మండల పరిధిలోని పంచాయతీల్లో గడచిన రెండు దశాబ్దాల్లో జరగని అభివృద్ధి కేవలం నాలుగున్నరేళ్లలోనే సాక్షాత్కారమైంది. రూ. కోట్ల నిధులు వెచ్చించి సీసీ రోడ్లు, కాలువలు, తాగునీటి వనరుల కల్పన, ఆర్వోప్లాంట్ల నిర్మాణం, విద్యుదీకరణ పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టి పూర్తి చేయడంతో సర్వత్రా హర్షం వ్యక్తం అవుతోంది.

- ప్రగతిపథంలో మంగళం పంచాయతీలు
- రూ.30 కోట్లతో అభివృద్ధి
- ఆదర్శ పంచాయతీలే లక్ష్యంగా ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి
- 20ఏళ్ల అభివృద్ధి నాలుగున్నరేళ్లలోనే
- తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి



మంగళం సప్తగిరినగర్ పంచాయతీలో సర్వాంగ సుందరంగా నిర్మించిన సచివాలయం



మంగళం బీటీఆర్‌కాలనీలో కొత్తగా నిర్మించిన సీసీ రోడ్డు



తిరుపతి మంగళం : తిరుపతి అర్బన్ మండలం పరిధిలోని పంచాయతీలంటే ఒకప్పుడు శివారు గ్రామాలుగానే చూసేవారు. అభివృద్ధికి దూరంగా, కనీస మౌలిక సదుపాయాలకు నోచుకోని పల్లెలుగా ఉండేవి. నగరానికి దాపునే ఉన్నా అభివృద్ధిమాట ఊసుకైనా కనిపించేదికాదు. గడచిన నాలుగున్నరేళ్లల్లో ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఈ పంచాయతీలపై దృష్టి సారించింది. పంచాయతీల పునర్విభజన నేపథ్యంలో ఒకటిగా ఉన్న శెట్టిపల్లె పంచాయతీని మంగళం, శెట్టిపల్లె, తిరుమలనగర్, సప్తగిరికాలనీ, రణధీర్‌పురం పంచాయతీలుగా విభజించారు. ఇందులో మంగళం, తిరుమలనగర్, సప్తగిరికాలనీ, రణధీరపురం పంచాయతీలు చంద్రగిరి నియోజకవర్గం పరిధిలోకి, శెట్టిపల్లె పంచాయతీని తిరుపతి నియోజకవర్గం పరిధిలోకి కలిపారు. చంద్రగిరి నియోజకవర్గం పరిధిలోని పంచాయతీల్లో గడచిన నాలుగున్నరేళ్ళల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరచడంపై ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. ఈనేపథ్యంలోనే సీసీ రోడ్లు, కాలువల నిర్మాణం, తాగునీటి వనరుల కల్పన, ఆర్వోప్లాంట్ల నిర్మాణం, విద్యుదీకరణ పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టి పూర్తిచేశారు. ఇందుకుగాను మంగళం పంచాయతీకి రూ.5 కోట్లు, సప్తగిరి కాలనీ పంచాయతీకి రూ.8 కోట్లు, రణధీరపురం పంచాయతీకి రూ.7 కోట్లు, తిరుమలనగర్ పంచాయతీకి రూ.6 కోట్లు కేటాయించారు. ఉమ్మడి పంచాయతీగా ఉన్నప్పుడు శెట్టిపల్లెకు రూ. 4కోట్లు కేటాయించారు. ఇందులో ఎమ్ఎహెచ్ఎన్ఆర్ జీఎస్, తుడా, పంచాయతీరాజ్, 14, 15 ఆర్థిక సంఘం నిధులు ఉన్నాయి.

20 వేల కుటుంబాలకు రక్షిత నీరు

గ్రామసచివాలయాలు, అర్బన్ హెల్త్ సెంటర్లు, రచ్చబండల నిర్మాణాలను పూర్తి చేసి స్థానిక ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చారు. నాడు–నేడు పథకం కింద పంచాయతీలోని ఐదు పాఠశాలలను ఆధునికీకరించారు. గ్రామీణులకు రక్షిత మంచినీటిని అందించే నేపథ్యంలో ప్రతి గ్రామంలో శుద్ధిచేసిన తాగునీటి యూనిట్లను జల్ జీవన్ మిషన్ కింద ఏర్పాటు చేశారు. ఈ యూనిట్ల ద్వారా 20 వేల కుటుంబాలకు రక్షిత మంచినీరు అందుతోంది. చరిత్రలో ఇంతవరకు ఎవ్వరూ ఇవ్వలేనంతగా సుమారు 6వేల మందికి సొంతింటి కలను నెరవేరుస్తూ పట్టాలను మంజూరు చేశారు. యుద్ధ ప్రాతిపదికన పంచాయతీల్లో జరిగిన అభివృద్ధిని చూసి ప్రజలే ఆశ్చర్య పోతున్నారు. మంగళం ఏర్పడినప్పటి నుంచి ఈ విధంగా అభివృద్ధి చేసిన నాయకులే లేరని, తామంతా జీవితకాలం ఎమ్మెల్యే చెవిరెడ్డికి, చెవిరెడ్డి మోహిత్‌రెడ్డికి రుణపడి ఉంటామంటూ పంచాయతీ ప్రజలు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు.



ప్రజలు ఒక్కచోట కూర్చుని ముచ్చటించుకునేందుకు ఎమ్మెల్యే చెవిరెడ్డి ఏర్పాటు చేసిన బెంచీలు

ఆదర్శ పంచాయతీలే లక్ష్యం



ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి ఆశయాలకు అనుగుణంగా గ్రామాల్లో మౌలిక సదుపాయాల మెరుగుదలకు కృషి చేస్తున్నాం. అభివృద్ధే ధ్యేయంగా పునర్విభజనలో పంచాయతీలను విభజించాం. నిర్దేశించుకున్న లక్ష్యాలను పూర్తి చేసేందుకు వ్యూహాత్మకంగా పక్కా ప్రణాళికలను రూపొందించాం. ప్రాధాన్యతా క్రమాన్ని నిర్దేశించుకుని ఏయే పంచాయతీలో ఏపనులు చేయాలో సర్పంచులు, పాలకవర్గ సభ్యుల భాగస్వామ్యంతో నిర్ణయించాం. అనుకున్న విధంగానే అనేక రూపాల్లో నిధులను సమీకరించి అభివృద్ధికి బాటలు వేశాం. సుమారు రూ.30కోట్లతో ప్రతిగ్రామంలో రక్షిత మంచినీటి సదుపాయం కల్పించాం. గ్రామాల్లో మట్టిరోడ్ల స్థానంలో సీసీరోడ్లు నిర్మించాం. మురుగునీటి కాలువలు నిర్మించి, మెరుగైన పారిశుద్ధ్య కార్యక్రమాలను చేపట్టాం. పంచాయతీలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాం.

– చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, ఎమ్మెల్యే, చంద్రగిరి

ప్రత్యర్థులకు దిమ్మతిరిగేలా అభివృద్ధి



తిరుపతి శివారు ప్రాంతమైన మంగళం పంచాయతీలను ఆదర్శంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి కంకణబద్ధులైయ్యారు. గత నాలుగన్న రేళ్లలో మంగళం, సప్తగిరికాలనీ, రణధీర్‌పురం, తిరుమల నగర్, శెట్టిపల్లి పంచాయతీలను రూ.30కోట్లతో అభివృద్ధి చేశారు. తిరుపతి శివారు ప్రాంతాల్లోని మంగళం పంచాయతీలు మరో 20 ఏళ్లకు కూడ అభివృద్ధి కావని భావించిన వాళ్లకు దిమ్మతిరిగేలా కేవలం నాలుగన్నరేళ్లలోనే ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి, చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి సహకారంతో మంగళంలోని సప్తగిరినగర్, రణధీర్‌పురం, మంగళం, తిరుమలనగర్ పంచాయతీలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాం. గత ప్రభుత్వాల్లో ఎవ్వరికీ సాధ్యం కాని విధంగా మంగళం పంచాయతీలను అభివృద్ధి చేశాం. కొండ శివారు ప్రాంతాల్లో సైతం సీసీరోడ్లు, కాలువలు నిర్మించాం. గత 30ఏళ్లల్లో ఎన్నడూ ఇంతగా అభివృద్ధి జరగలేదని స్థానిక ప్రజలు సైతం అభినందిస్తున్నారు.

–చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి, తుడా చైర్మన్

స్విమ్స్‌కు రూ.10 లక్షల విరాళం



తిరుపతి తుడా: స్విమ్స్ శ్రీబాలాజీ ఆరోగ్య వరప్రసాదిని పథకానికి రూ. 10,00,166ను విరాళంగా అందింది. స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రామ్‌కు శనివారం బెంగళూరులో స్థిరపడ్డ గుంతకల్‌కు చెందిన రాచూరు వెంకట కిరణ్, కుటుంబ సభ్యులతో కలిసి ఈ నగదును చెక్కు రూపంలో విరాళంగా అందజేశారు.

క్లుప్తంగా

ఎమ్మెల్యే పెళ్లి కానుక పంపిణీ



పెళ్లి కానుకను అందజేస్తున్న పార్టీ నేతలు

పాకాల: నూతనంగా ఒక్కటి కాబోయే వధూవరులకు చంద్రగిరి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఇస్తున్న పెళ్లి కానుకను శనివారం స్థానిక వైఎస్సార్ సీపీ నాయకులు అందజేశారు. మండలంలోని దామలచెరువు పంచాయతీ మసీదు వీధిలో వధూవరులు జి.నాఫియా, కె.అన్సర్‌కు బంగారు నల్లపూసల దండ, బట్టలు, వెండి మెట్టెలు, గ్రీటింగ్ కార్డును అందజేశారు. నియోజకవర్గంలో జరిగే అన్ని పెళ్లిళ్లకు ఎమ్మెల్యే తన సొంత నిధులతో ఇలా పెళ్లి కానుకలను అందజేస్తుండటం విదితమే. కాబోయే నవదంపతులు కలకాలం సంతోషంగా ఉండాలని నాయకులు వారిని ఆశీర్వదించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ గౌతమి, ఉప సర్పంచ్ ఇమ్రాన్, వైఎస్సార్ సీపీ నాయకులు రహీం, వినాయక, మహ్మద్, అల్తాఫ్, బీసీ నాయకులు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

చంద్రగిరి మండలంలో..



వరుడు కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే వివాహ కానుకను అందజేస్తున్న ఎంపీపీ

చంద్రగిరి: మండలంలోని రెడ్డివారిపల్లె పంచాయతీ, దిగువరెడ్డివారిపల్లెకు చెందిన నాగలక్ష్మి, పవన్ కుమార్, అలాగే నరసింగాపురం పంచాయతీకి చెందిన నూర్-ఏ-చష్మి, మహ్మద్ అష్రఫ్‌లకు వివాహం నిశ్చయైంది. వారికి ఎంపీపీ హేమేంద్ర కుమార్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ డివిజన్ అధ్యక్షులు కుప్పిరెడ్డి భాస్కర్ రెడ్డి ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి పంపించిన బంగారు తాళిబొట్టు, వెండి మెట్టెలు, బాసికాలు, మహూర్తపు పట్టు వస్త్రాలు, శ్రీవారి లడ్డూ ప్రసాదం, అమ్మవారి పసుపు-కుంకుమ, ముస్లిం వధూవరులకు కాలిమెట్టెలు, పట్టువస్త్రాలు, నల్లపూసల దండ, స్వీట్లతో కూడిన కానుకను అందజేశారు. వారు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో సర్పంచులు రేవతి, ప్రకాష్ రెడి, చెంచురత్నం శెట్టి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

అమ్మవారి సేవలో దేవదాయశాఖ మంత్రి



అమ్మవారిని దర్శించుకున్న మంత్రి

చంద్రగిరి(తిరుచానూరు): తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారిని రాష్ట్ర దేవదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ శనివారం సాయంత్రం దర్శించుకున్నారు. ఆలయం వద్ద ఆయనకు ఆలయ డిప్యూటీ ఈఓ గోవిందరాజన్, సూపరింటెండెంట్ శేషగిరి స్వాగతం పలికారు. తొలుత ఆలయ ధ్వజస్తంభం వద్ద మొక్కుకుని అమ్మవారి మూలమూర్తిని మంత్రిని దర్శించుకున్నారు. దర్శనానంతరం ఆలయ ఆశీర్వాద మండపంలో వేద పండితులు ఆశీర్వచనం పలికారు. అధికారులు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

ఆర్ట్ ఎగ్జిబిషన్ ప్రారంభం



ఎగ్జిబిషన్‌ను ప్రారంభిస్తున్న ప్రముఖులు

తిరుపతి కల్చరల్: తిరుపతి ఆర్ట్స్ సొసైటీ ఆధ్వర్యంలో ఎస్వీ సంగీత, నృత్య కళాశాల ఆవరణలో ఇండియన్ హెరిటేజ్ అండ్ కల్చర్ అనే అంశంపై రెండు రోజుల ఆర్ట్ ఎగ్జిబిషన్ శనివారం ప్రారంభమైంది. టీటీడీ డీఈవో ఎం.భాస్కర్‌రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ ఎం.ఉమా ముద్దుబాల జ్యోతి ప్రజ్వలన చేసి ఎగ్జిబిషన్‌ను ప్రారంభించారు. తమిళనాడు, పశ్చిమబెంగాల్, కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన 50 మంది చిత్రకారులు తమ చిత్రాలను, విద్యార్థుల పెయింటింగ్ పోటీల్లో ఎంపికైన చిత్రాలను ఏర్పాటు చేశారు. పలువురు విద్యార్థులు ప్రజలు, కళాభిమానులు హాజరై తిలకించారు. ఆర్ట్ సొసైటీ కార్యదర్శి ఇ.బాలసుబ్రమణ్యం, అధ్యక్షుడు డాక్టర్ హేమాక్షి ఆచారి, ప్రముఖ చిత్ర కారుడు సింగంపల్లి సత్యనారాయణ, రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

రాజీ మార్గమే రాజమార్గం

శ్రీకాళహస్తి: రాజీ మార్గమే రాజమార్గమని 12వ అదనపు జిల్లా న్యాయమూర్తి శ్రీనివాస్ నాయక్, శ్రీకాళహస్తి సీనియర్ సివిల్‌జడ్జి బేబీ రాణి, జూనియర్ సివిల్ జడ్జి కృష్ణప్రియ అన్నారు. పట్టణంలోని కోర్టు ఆవరణలో శనివారం సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ మార్చి 9వ తేదీన నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌ను అన్ని శాఖల అధికారులు సమన్వయంతో విజయవంతం చేయాలన్నారు. అన్ని రకాల కేసులను లోక్ అదాలతో పరిష్కరించుకోవచ్చని కక్షిదారులకు అవగాహన కల్పించాలన్నారు.

నాడు అధోగతి.. నేడు అద్వితీయ ప్రగతి

గ్రామాల సమగ్రాభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం తీసుకున్న చర్యలు సత్ఫలితాలనిచ్చాయి. ఆదర్శంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా.. సచివాలయాల వ్యవస్థ ద్వారా పంచాయతీలను ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ప్రగతిపథంలో నడిపించారు. తిరుపతి అర్బన్ మండలంలోని పంచాయతీల్లో గడచిన రెండు దశాబ్దాల్లో జరగని అభివృద్ధి కేవలం నాలుగున్నరేళ్ల లోనే సాక్షాత్కారమైంది. రూ.కోట్ల నిధులు వెచ్చించి సీసీరోడ్లు, కాలువలు, తాగునీటి వనరుల కల్పన, ఆర్వో ప్లాంట్ల నిర్మాణం, విద్యుదీకరణ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయడంతో సర్వత్రా హర్షం వ్యక్తం అవుతోంది.

- ప్రగతిపథంలో మంగళం పంచాయతీలు
- నాలుగున్నరేళ్లల్లో రూ.30 కోట్లతో అభివృద్ధి
- ఆదర్శ పంచాయతీలే లక్ష్యంగా ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి
- 20ఏళ్ల అభివృద్ధి నాలుగున్నరేళ్లలోనే
- తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి



మంగళం సప్తగిరినగర్ పంచాయతీలో సర్వాంగ సుందరంగా నిర్మించిన సచివాలయం



దశాబ్దాలు గుంతలమయమైన మంగళం బీటీఆర్ కాలనీలో కొత్తగా వేసిన సీసీరోడ్డు




ప్రజల సౌకర్యార్థం ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఏర్పాటు చేసిన సిమెంట్ బెంచీలు

తిరుపతి మంగళం : తిరుపతి అర్బన్ మండలం పరిధిలోని పంచాయతీలంటే ఒకప్పుడు శివారు గ్రామాలుగానే చూసేవారు. అభివృద్ధికి దూరంగా, కనీస మౌలిక సదుపాయాలకు నోచుకోని పల్లెలుగా ఉండేవి. నగరానికి సమీపంలోనే ఉన్నా అభివృద్ధిమాట ఊసుకైనా కనిపించేది కాదు. గడచిన నాలుగున్నరేళ్ళల్లో ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఈ పంచాయతీలపై దృష్టి సారించింది. పంచాయతీల పునర్విభజన నేపథ్యంలో ఒకటిగా ఉన్న శెట్టిపల్లె పంచాయతీని మంగళం, శెట్టిపల్లె, తిరుమలనగర్, సప్తగిరికాలనీ, రణధీర్‌పురం అనే పంచాయతీలుగా విభజించారు. ఇందులో మంగళం, తిరుమలనగర్, సప్తగిరికాలనీ, రణధీరపురం పంచాయతీలు చంద్రగిరి నియోజకవర్గం పరిధిలోకి, శెట్టిపల్లె పంచాయతీని తిరుపతి నియోజకవర్గంలోకి విలీనం చేశారు. చంద్రగిరి నియోజకవర్గంలోని పంచాయతీల్లో గడచిన నాలుగున్నరేళ్ళల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరచడంపై ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. ఈనేపథ్యంలోనే సీసీరోడ్లు, కాలువల నిర్మాణం, తాగునీటి వనరుల కల్పన, ఆర్వోప్లాంట్ల నిర్మాణం, విద్యుదీకరణ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తిచేశారు. ఇందుకుగాను మంగళం పంచాయతీకి రూ.5 కోట్లు, సప్తగిరి కాలనీ పంచాయతీకి రూ.8 కోట్లు, రణధీరపురం పంచాయతీకి రూ.7 కోట్లు, తిరుమలనగర్ పంచాయతీకి రూ.6 కోట్లు కేటాయించారు. ఉమ్మడి పంచాయతీగా ఉన్నప్పుడు శెట్టిపల్లెకు రూ. 4కోట్లు కేటాయించారు. ఇందులో ఎమ్ఎహెచ్ఎన్ఆర్ జీఎస్, తుడా, పంచాయతీరాజ్, 14, 15 ఆర్థిక సంఘం నిధులు ఉన్నాయి.

20 వేల కుటుంబాలకు రక్షిత నీరు

గ్రామసచివాలయాలు, అర్బన్ హెల్త్ సెంటర్లు, రచ్చబండల నిర్మాణాలను పూర్తి చేసి స్థానిక ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చారు. నాడు-నేడు పథకం కింద పంచాయతీలోని ఐదు పాఠశాలలను ఆధునీకరించారు. గ్రామీణులకు సురక్షిత మంచినీటిని అందించే నేపథ్యంలో ప్రతి గ్రామంలో శుద్ధిచేసిన తాగునీటి యూనిట్లను జల్ జీవన్ మిషన్ కింద ఏర్పాటు చేశారు. ఈయూనిట్ల ద్వారా 20 వేల కుటుంబాలకు రక్షిత మంచినీరు అందుతోంది. చరిత్రలో ఇంతవరకు ఎవ్వరూ ఇవ్వలేనంతగా సుమారు 6వేల మందికి సొంతింటి కలను నెరవేరుస్తూ పట్టాలను మంజూరు చేశారు. యుద్ధప్రాతిపదికన పంచాయతీల్లో చేసిన అభివృద్ధిని చూసి ప్రజలే ఆశ్చర్యపోతున్నారు. మంగళం ఏర్పడినప్పటి నుంచి ఈ విధంగా అభివృద్ధి చేసిన నాయకులే లేరని, తామంతా జీవితకాలం ఎమ్మెల్యే చెవిరెడ్డికి, చెవిరెడ్డి మోహిత్‌రెడ్డికి రుణపడి ఉంటామంటూ పంచాయతీ ప్రజలు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు.

ఆదర్శ పంచాయతీలే లక్ష్యం



ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి ఆశయాలకు అనుగుణంగా గ్రామాల్లో మౌలిక సదుపాయాల మెరుగుదలకు కృషి చేస్తున్నాం. అభివృద్ధే ధ్యేయంగా పునర్విభజనలో పంచాయతీలను విభజించాం. నిర్దేశించుకున్న లక్ష్యాలను పూర్తి చేసేందుకు వ్యూహాత్మకంగా పక్కా ప్రణాళికలను రూపొందించాం. ప్రాధాన్యతా క్రమాన్ని నిర్దేశించుకుని ఏయే పంచాయతీలో ఏపనులు చేయాలో సర్పంచులు, పాలకవర్గ సభ్యుల భాగస్వామ్యంతో నిర్ణయించాం. అనుకున్న విధంగానే పలు రూపాల్లో నిధులను సమీకరించి అభివృద్ధికి బాటలు వేశాం. సుమారు రూ.30కోట్లతో ప్రతి గ్రామంలో రక్షిత మంచినీటి సదుపాయం కల్పించాం. గ్రామాల్లో మట్టిరోడ్ల స్థానంలో సీసీరోడ్లు వేశాం. మురుగునీటికాలువలు నిర్మించాం. పారిశుద్ధ్యం మెరుగు పరిచాం. పంచాయతీలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాం.

– చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, ఎమ్మెల్యే, చంద్రగిరి నియోజకవర్గం

ప్రత్యర్థులకు దిమ్మతిరిగేలా అభివృద్ధి



తిరుపతి శివారు ప్రాంతమైన మంగళం పంచాయతీలను ఆదర్శంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి కంకణబద్ధులయ్యారు. గత నాలుగున్నరేళ్ళల్లో మంగళం, సప్తగిరికాలనీ, రణధీర్‌పురం, తిరుమలనగర్, శెట్టిపల్లె పంచాయతీలను రూ.30కోట్లతో అభివృద్ధి చేశారు. తిరుపతి శివారు ప్రాంతాల్లోని మంగళం పంచాయతీలు మరో 20 ఏళ్లకు కూడా అభివృద్ధి కావని భావించిన వాళ్లకు దిమ్మ తిరిగేలా కేవలం నాలుగున్నరేళ్లలోనే ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి, చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి సహకారంతో మంగళంలోని సప్తగిరినగర్, రణధీర్‌పురం, మంగళం, తిరుమలనగర్ పంచాయతీలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాం. గత ప్రభుత్వాల్లో ఎవ్వరికీ సాధ్యం కాని విధంగా మంగళం పంచాయతీలను అభివృద్ధి చేశాం. కొండ శివారు ప్రాంతాల్లో సైతం సీసీరోడ్లు, కాలువలు నిర్మించాం. గత 30ఏళ్లల్లో ఎన్నడూ ఇంతగా అభివృద్ధి జరగలేదని స్థానిక ప్రజలు సైతం అభినందించడం సంతోషాన్ని ఇస్తోంది. –చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి, తుడా చైర్మన్, వైఎస్సార్ సీపీ చంద్రగిరి నియోజకవర్గ సమన్వయకర్త

29 నుంచి కల్యాణ వెంకన్న వార్షిక బ్రహ్మోత్సవాలు

చంద్రగిరి: శ్రీనివాసమంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఫిబ్రవరి 29 నుంచి మార్చి 8వ తేదీ వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నట్లు టీటీడీ అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు.. ఫిబ్రవరి 28న సాయంత్రం అంకురార్పణతో బ్రహ్మో త్సవాలు ప్రారంభం కానున్నాయి. ఉదయం 8 నుంచి 9 గంటల వరకు, రాత్రి 7 నుంచి 8 గంటల వరకు వాహనసేవలు నిర్వహించనున్నారు.

బ్రహ్మోత్సవాల్లో వాహన సేవల వివరాలు

29న ఉదయం : ధ్వజారోహణం(మీనలగ్నం) రాత్రి పెద్దశేష వాహనం

మార్చి 1 : ఉదయం – చిన్నశేష వాహనం రాత్రి హంస వాహనం **2వ తేది:** సింహ వాహనం, ముత్యపుపందిరి వాహనం

3వ తేది: కల్పవృక్ష వాహనం. సర్వభూపాల వాహనం

4వ తేది: పల్లకి ఉత్సవం(మోహినీ అవతారం), గరుడ వాహనం **5వ తేది:** హనుమంత వాహనం, స్వర్ణరథం, రాత్రి గజ వాహనసేవ

6వ తేది: సూర్యప్రభ వాహనం, చంద్రప్రభ వాహనం

7వ తేది: రథోత్సవం, అశ్వవాహనం

8వ తేది: చక్రస్నానం, రాత్రి ధ్వజావరోహణంతో ఉత్సవాలు పరిసమాప్తం

22న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

ఇదలా ఉంచితే, శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలో 22వ తేదీ ఉదయం 6-10 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరుగనుంది. బ్రహ్మోత్సవాల ముందు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీ.

స్విమ్స్‌కు విరాళం

తిరుపతి తుడా: స్విమ్స్ శ్రీబాలాజీ ఆరోగ్య వరప్రసాదిని పథకానికి రూ.10,00,166ను విరాళంగా అందజేశారు. బెంగళూరులో స్థిరపడ్డ గుంతకల్‌కు చెందిన రాచూరు వెంకట కిరణ్, కుటుంబ సభ్యులతో కలిసి స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రామ్‌కు శనివారం ఈ నగదును చెక్కు రూపంలో విరాళంగా అందజేశారు. దాత వెంకట కిరణ్ మాట్లాడుతూ శ్రీవారిపై ఉన్న అచంచలమైన భక్తి విశ్వాసంతో, స్విమ్స్‌లో అందిస్తున్న వైద్య సేవలను మరింత ఉన్నతంగా అందించేందుకు తన వంతు ఈ చిరు సహాయాన్ని విరాళంగా అందజేశామన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

తిరుపతి రూరల్: ముఖ్యమంత్రి సహాయనిధితో నిరుపేదలకు ఆర్థిక భరోసా కల్పిస్తూ ఆపన్న హస్తం అందిస్తున్నట్లు తుడా చైర్మన్, వైఎస్సార్ సీపీ చంద్రగిరి నియోజకవర్గ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్ రెడ్డి అన్నారు. వివిధ అనారోగ్య కారణాలతో ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న బాధితులకు శనివారం తుమ్మలగుంటలోని తన నివాసం వద్ద చెవిరెడ్డి మోహిత్ రెడ్డి సీఎం సహాయనిధి చెక్కులను అందజేశారు. మంగళం పంచాయతీ బీటీఆర్ పురానికి చెందిన దీనదయాళ్ రూ.80 వేలు, పాకాల మండలం వరదప్పనాయుడుపేటకు చెందిన చలం చలపతికి రూ.70 వేలను చెక్కు రూపేణా అందజేసి ఆయన మాట్లాడారు. ఆర్థిక ఇబ్బందుల్లో తమకు అండగా ఉన్న మోహిత్‌రెడ్డికి వారు కృతజ్ఞతలు తెలిపారు.



సీఎంఆర్ఎఫ్ చెక్కులను బాధితులకు ఇస్తున్న తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

జగనన్నతో ఇంటింటా సంక్షేమం



వైఎస్సార్ సీపీని గెలిపించాలని కరపత్ర ప్రచారం చేస్తున్న చెవిరెడ్డి ఆకాష్‌రెడ్డి

- 'పల్లెబాట'కు ఆత్మీయ స్వాగతం
- చెవిరెడ్డి కుటుంబానికి అండగా ఉంటామన్న ప్రజలు

భాకరాపేట : అర్హత కలిగిన ప్రతి ఇంటింటికీ సంక్షేమ ఫలాలు ఇవ్వడం జగనన్నకే సాధ్యమని చిన్నగొట్టిగల్లు ఎంపీపీ బాలం యుగంధర్‌రెడ్డి, చెవిరెడ్డి ఆకాష్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం చిన్నగొట్టిగల్లు మండలం దిగవూరు పంచాయతీలో గ్రామ సర్పంచ్ శంకర్‌రెడ్డి ఆధ్వర్యంలో మట్లువారిపల్లెలో పల్లెబాట కార్యక్రమం నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రజలను పలకరించారు. సంక్షేమ పథకాలు అందుతున్నాయా, లేదా? అని అడిగి తెలుసుకున్నారు. వలంటీర్లతో నేరుగా ఇంటి ముంగిటకే అన్నీ అందుతున్నాయని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. అలాగే అలాగే చెవిరెడ్డి కుటుంబం పండుగలకు పంపుతున్న సారె, స్వీట్లు అందుతున్నాయని చెప్పారు. తామంతా చెవిరెడ్డి కుటుంబానికి అండగా ఉంటామని స్పష్టం చేశారు. అనంతరం ఎంపీపీ, ఆకాష్‌రెడ్డి మాట్లాడారు. జగనన్న ప్రభుత్వం కులాలకు, పార్టీలకు అతీతంగా ప్రభుత్వ పథకాలను నేరుగా అందిస్తోందన్నారు.ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, తుడా చైర్మెన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ఆధ్వర్యంలో దిగవూరు పంచాయతీలో పలు అభివృద్ధి పనులు చేశామన్నారు. ఇవన్నీ దృష్టిలో ఉంచుకుని రాబోవు ఎన్నికల్లోనూ మరోసారి వైఎస్సార్‌సీపీకి పట్టం కట్టాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ డీఎల్ రాజారెడ్డి, జెడ్పీటీసీ స్వరూప, మండల పార్టీ అధ్యక్షుడు కొండారెడ్డి, డివిజన్ పార్టీ అధ్యక్షుడు ఉమామహేశ్వర్‌రెడ్డి, ఎంపీటీసీ అమరావతి, మాజీ సర్పంచ్ దేవప్రసాద్, పార్టీ నాయకులు నరసింహారెడ్డి, రాజేష్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలలో సౌకర్యాల కల్పన

తిరుపతి తుడా: తిరుపతి నియోజకవర్గ పరిధిలోని పోలింగ్ కేంద్రాలలో ఓటర్లకు వసతులు సౌకర్యవంతంగా కల్పించాలని తిరుపతి నియోజకవర్గ ఓటర్ నమోదు అధికారి, నగరపాలక సంస్థ కమిషనర్ అదితి సింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం నగరంలోని పలు పోలింగ్ కేంద్రాలను, ఎస్వీ ఆర్ట్స్ కాలేజీలో స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటు గదులను అధికారులతో కలిసి కమిషనర్ పరిశీలించారు. ముందుగా ఈవీఎంలు, బ్యాలెట్ బాక్సులు భద్రపరిచేందుకు ఎస్వీ ఆర్ట్స్ కాలేజీలో స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటు గదులను పరిశీలించారు. ఎమరాల్డ్స్ కళాశాలలోని పోలింగ్ కేంద్రాల గదులు, మాలవ్యాజి మునిసిపల్ స్కూల్, శ్రీ పద్మావతి బాలికల హైస్కూల్, ముత్యాలరెడ్డిపల్లె ఎంపీడీఓ కార్యాలయం, శ్రీ కోదండరామ స్కూల్, ఎస్వీ హైస్కూల్, ఆర్ఎస్ మాడా స్ట్రీట్ స్కూల్ పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లోకి వృద్ధులు, వికలాంగులు వెళ్లేందుకు ర్యాంప్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. డిప్యూటీ కమిషనర్ అమరయ్య, డీఈఈలు మహేష్, తేజస్విని, సెక్టోరల్ ఆఫీసర్లు, బీఎల్ఓలు పాల్గొన్నారు.



పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న కమిషనర్ అదితి సింగ్

కూరపర్తివారిపల్లెలో 'పల్లెబాట'



ఇంటింటికీ వెళ్లి కరపత్ర ప్రచారం చేస్తున్న చెవిరెడ్డి మంజుల

భాకరాపేట: పేదల కష్టం తెలిసిన నాయకుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అని చెవిరెడ్డి మంజుల అన్నారు. శనివారం ఎర్రావారిపాళెం మండలం కూరపర్తివారిపల్లె పంచాయతీలో పల్లెబాట కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి పలకరించారు. రాబోవు ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్ సీపీని గెలిపించాలని కరపత్ర ప్రచారం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ రెడ్డెమ్మ, చెంగల్‌రెడ్డి, జెడ్పీటీసీ కరుణాకర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు నాగార్జునరెడ్డి, సర్పంచ్ జయమ్మ, రమణారెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాలకు ముస్తాబు

–నేటి నుంచి ప్రసన్న వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

– 20 తేదీ వరకు వాహన సేవలు



ఊరేగింపునకు సిద్ధమైన వాహనాలు

తిరుపతి అర్బన్: తిరుపతి అన్నమయ్య సర్కిల్ సమీపంలోని తహశీల్దార్ కార్యాలయం వద్ద ఏడాది క్రితం నిర్మించిన శ్రీలక్ష్మీ పద్మావతి సమేత ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయం బ్రహ్మోత్సవాలకు ముస్తాబైంది. బ్రహ్మోత్స వాలకు సర్వం సిద్ధం చేసినట్లు ఆలయ చైర్మన్ చిన్న వెంకటేశ్వర్లు వెల్లడించారు. శనివారం ఆయన ఆలయ కమిటీ సభ్యులతో కలసి మీడియాతో మాట్లాడారు. ఈనెల 11న అంకురార్పణ, 12న ఉదయం ధ్వజారోహణం, రాత్రి పెద్దశేషవాహనం, 13న ఉదయం చిన్నశేష,రాత్రి హంస వాహన సేవలు, 14న ఉదయం సింహ, రాత్రి ముత్యపు పందిరి వాహన సేవలు, 15వ తేదీ ఉదయం కల్పవృక్ష, రాత్రి సర్వభూపాల వాహన సేవలు, 16న ఉదయం మోహినీ అవతారం, రాత్రి గరుడ వాహన సేవ ఉంటుందని వివరించారు. 17న ఉదయం హనుమంత వాహనం, సాయంత్రం కల్యాణోత్సవం, రాత్రి గజ వాహనం, 18న తేది ఉదయం సూర్యప్రభ, రాత్రి చంద్రప్రభ వాహన సేవలు, 19వ తేదీ ఉదయం రథోత్సవం, రాత్రి అశ్వవాహనం, 20న ఉదయం చక్రస్నానం, సాయంత్రం ధ్వజావరోహణంతో ఉత్సవాలు పరిసమాప్తమవుతాయని వివరించారు. భక్తులకు అన్ని సౌకర్యాలను ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు.

సదా భార్గవికి ఆత్మీయ వీడ్కోలు



జేఈవో సదా భార్గవికి జ్ఞాపిక ఇస్తున్న టీటీడీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు చీర్ల కిరణ్, కార్యవర్గ సభ్యులు

తిరుపతి(అలిపిరి): టీటీడీ జేఈఓ సదాభార్గవి బదిలీపై వెళుతుండడంతో శుక్రవారం రాత్రి మహతిలో ఆత్మీయ వీడ్కోలు పలికారు. టీటీడీ ఎంప్లాయీస్ అసోసియేషన్ తరఫున జేఈఓ సదాభార్గవికి పూలాభిషేకం చేశారు. గజమాల, జ్ఞాపికలతో సత్కరించారు. టీటీడీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు చీర్ల కిరణ్, కార్యవర్గ సభ్యులు హేమలత, ఈ.సునీల్ కుమార్, శ్రీహరి, రేఖ, విశ్వనాథం, వంకీపురం పవన్, మణికంఠ, ధరణి కుమార్, పూలహరికృష్ణ, అంకయ్య, శివప్రసాద్, రవి కుమార్, తేజేశ్వర్‌రెడ్డి, ఈశ్వర్‌నాయక్, రవికుమార్ రెడ్డి, ఉమా, భార్గవ్ పాల్గొన్నారు.

అగ్గి..అడవి బుగ్గి



మండలంలో కుప్పంబాదూరు సమీపంలోని తేనెబండ గుట్ట అడవికి శనివారం గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టారు. ఈ మంటలు వ్యాపించి సుమారు 50 హెక్టార్లలో పలు వృక్షాలు బుగ్గి అయ్యాయి. అంతేకాకుండా మంటల్లో నుంచి వచ్చిన బూడిద గ్రామాలతో పాటు పొలాలను కమ్మేసింది. –రామచంద్రాపురం